(జయంతి-సెప్టెంబర్,5)

(వర్ధంతి ఆగష్టు, 23)

ద్విశత వార్షికోత్సవము (1803-2003) Bi-centinary Celebrations)

# మహాకవి పురుషోత్తమ చౌధరి గారి జీవిత సారసంగ్రహము

- బి.డి.పి. రావు, రాజమహేంద్రి

దైవ కార్యములు ఎంత ఆశ్చర్యకరములు ! రాజైన ఉజ్జియా మరణించిన తోడనే దీర్ఘదర్శి యెషయ ప్రవచింప ప్రారంభించెను. మిషనరి విల్యం కేరి అనంతరము పురుషోత్తమ కవి సువిశేషమును ప్రకటింప సమకట్టెను. కవిశ్రేష్టుడు గుర్రం జాషువా గారు పరమ పదించిన పిమ్మట గౌ॥ దేవానందరావు గారు ఆంధ్ర రాష్ట్ర మంత్రి మండలిలో ఆసీనులైరి. ఈ విధముగ దేవుడు సమాజ శ్రేయస్సునకు పాలకులను, ప్రవక్తలను, జ్ఞానులను పంపుచున్నాడని గ్రహించాలి! దక్షిణ భారతవనికి సర్ ఆర్ధన్ కాటన్ అన్నదాత కాగా, మన చౌధరి గారు జీవాధిపతియైన క్రీస్తును ప్రజలకు జీవాహారముగా నిచ్చెను. వీరిరువురు ఒకే యేడు జన్మించిరి. దేవశాస్త్ర పండితుడు రాజఋషి పురుషోత్తముడును, వేదాంత పండితుడు రాజర్షి సర్వేపల్లి రాధాకృష్ణ గారునూ, జన్మించినది సెప్టెంబర్ 5వ తేది. ఆ దినము అఖిలాంధ్ర క్రైస్తవులు సువార్తికుల సంక్షేమ దినము (Preachers' Day) గా ప్రతీయేటా ఆచరించుట యుక్తము.

ఆంధ్ర క్రైస్తవ శాస్త్రీయ సంగీత వాగ్గేయకారులలో ఆరాధ్యుడు, శిఖర ప్రాయుడునైన, కవిసామ్రాట్ పురుషోత్తమ చౌధరిగారి దివ్య సంస్మరణార్థం ఈ యేడు క్రీసభ వాడవాడలలో స్థానిక సంఘములు, సంస్థలు, సమాజములు ఐక్యవేదికపై ఉమ్మడి కార్యక్రమములను ఈ మహనీయుని పేర నిర్వహించుట అవశ్యకము. ఆంధ్రావనిలో మాత్రమే కాదు, లోకమంతట విస్తరించిన తెలుగు వారు స్థానిక సమాజములగా ఏకీభవించి పూనుకొనవలసిన ధర్మకార్యమిది. ఏకాంత ధ్యానములోగాని, కుటుంబ ప్రార్థనలలోగాని, సంఘారాధనలోగాని వారి కీర్తనలను ఆలాపించని వారుండరు. చౌధరిగారి కృతులు లేని క్రైస్తవ కీర్తన పుస్తకమును మనమూహింపగలమా ? మందిరాలలో బృంద గానములు చేయుటతో తృప్తిపడక, 'నగర సంకీర్తనము' చేయుట వలన వారి కీర్తనలను విశేషముగా ప్రపంచించగలము. శతాధిక ఉత్సవాలు ఏడాది పొడుగునా ఆచరించుట మనకు ఆనవాయితి. గనుక స్థానికంగా తమకనుకూలమైన వివిధ సందర్భములను పురస్కరించుకొని వేడుకలు జరుపుట వలన వక్తలు,గాయకులు, కళాకారులు సర్దుబాటుచేసుకొనుచు ఆయా ప్రాంతములకు వెళ్ళి తమ సహకారములను అందించుటకు వీలగును.

పర్లాఖిమిడి (ఒరిస్సా) ప్రాంతములో స్థిరపడిన యొక బెంగాల్ బ్రాహ్మణ కుటుంబములో కూర్మనాథ చౌధరి, సుభద్రాదేవి యను పుణ్యదంపతులకు 1803 సం॥ సెప్టెంబర్ 5వ తేదీని ద్వితీయ సంతానముగా మదనాపురమందు పురుషోత్తముడు జన్మించెను. చతుర్వేదములలో గడించిన పాండిత్యమునకు, నాలుగు ఇలాకాలలో వీరు శిస్తు వసూలు చేయు మిరాసిదారులుగా వ్యవహరించినందునను, వీరి పాలనాదక్షతకు మారుపేరుగా 'చౌధరి'యను బిరుదు పూర్వీకుల నుండి సంక్రమించిన హోదాయేగాని ఆంధ్ర రాష్ట్ర మందలి 'చౌదరి' యను కమ్మవారికిని వీరికిని ఎట్టి సంబంధములేదు. ఈస్ట్ ఇండియా కంపెనీలోను, సంస్థానాధీశుల వద్దను విశ్వాసపాత్రులుగా పలు హోదాలను నిర్వహించిరి. వీరు పండు తమలపాకు వంటి ఛాయ, పొడవు, శరీరదారుఢ్యం తలపాగతో సాధారణ ధవళ వస్త్రాలు ధరించెడివారట.

వీరు వంగ, ఉత్కళము, హిందుస్తానీ, ఓఢ్ర, తెలుగు, సంస్కృతము, ఆంగ్లమును నేర్చిన బహుభాషాకోవిదులు. వయసు హెచ్చిన కొలది పురాణేతిహాసములనే గాక, వేదపారాయణము గూడా చేయుచు, సంధ్యావందనాది నిత్యకృత్య నిరతులైన ఏక సంథాగ్రాహులలోనొకరై, అమరాంధ్రములలో పాండిత్యం గడించిరి. మహాభారత, భాగవత రామాయణములను ముమ్మారు పూర్తిచేసిరట. బాల్యముననే పురుషోత్తముడు విష్ణు సంబంధమైన విగ్రహోపాసనలు చేయుచు, జపస్నాన ఉపవాసములందును, తీర్థయాత్రలు చేయుటలోను మిగుల శ్రద్ధగలిగి భుజముల మీద శంఖు చక్రములు కాల్పించుకొని, గురువులు నేర్పిన మంత్రములు పఠించుచు, తిరునామ కీర్తనలు పాడుట వీరి నిత్య కృత్యములట. ఈయన చాలా కౌతుకము కలవాడై తెనాలి రామకృష్ణ కవివలె వికటముగ పరులకు ఉత్సాహము కలిగించెడివారు. యౌవనావస్థలో పలుశృంగార కావ్యములు చదివిరి. తన చతురతతో దర్బారులోనూ, సంగీత కచేరీలలోనూ, సభికులను మెప్పించి సెహభాష్ అనిపించుకొనెడివారట. వీరి ఇరువదియవ యేట, మేనమామ రఘునాథ పాల్ మహంతిగారి కుమార్తెయగు రాధామణి దేవికి తొమ్మిదవ యేట, సప్తవదినవివాహము మహావైభవముగా జరిగినది. పురుషోత్తముడు ఉపాధ్యాయవృత్తి చేపట్టి, బ్రాహ్మణోత్తమునిగా సనాతన ధర్మమును గూర్చి అనేక పద్య, గద్య భాగములను తాళపత్రములపై రచించిరి. భక్తి, జ్ఞాన, కర్మ, యోగాది సాధనములన్నింట శిక్షణ బడసినను, ఆత్మలో శాంతి పొందుటకు వేదాంతియై, కౌపీనధారియై, అవధూతయై అఘోరియై, దిగంబర సాధువులతో కూడా దిరుగుచు శాంతిలేక మోక్షమార్గమేదియా యని చింతించు సమయమున, సిరంపూర్ నుండి విల్యంకేరియను మిషనరి ప్రచురించిన, మంగళవార్త కర పత్రము (Gospel Tract) ను చదివినను 'దేవుడొక్కడే, దేవతలు కేవలం మానవ కల్పితములు'ను సారాంశము ఆయనకు ఇబ్బందిగా తోచెను. అయినను నాటినుండి ఏడేండ్లు ఆయనలో సత్యాన్వేషణ కొనసాగెను. పురుషోత్తమ చౌధరిగారి పద్య, గద్య, కీర్తనలలో స్ఫుటముగా కన్పించు ముఖ్య అంశములు మూడు : విగ్రహారాధన, కులవివక్షత, సాంఘిక దురాచారమనునవి. ఈయన హిందుమత ద్వేషికాడుగాని,(యూరప్ ఖండములో 15,16 శతాబ్దపు స్థితివలె) ఉపఖండములోను నాటి సామాన్యప్రజల అమాయకత్వమును ఆసరాగా తీసికొని పెచ్చుపెరిగిన పూజారితంత్రము (Priestly Crafty) ను కఠినముగా నిరసించుట గురిగా పెట్టుకొనెను. ఈ మాన్యుడు తలపెట్టిన కొన్ని సంస్కరణలను ఆ వెనుక వచ్చిన విదేశీ మిషనరీ ఉద్యమములలో నెరవేరినవి. మొదట కథోలిక్, ఆంగ్లికన్ మతాచార్యులను వెదకి, నిరాశ చెందిన వీరికి ఒక బ్రిటిష్ అధికారి భార్య హెల్లెనాట్ ఆధ్యాత్మిక జనని అని చెప్పవచ్చును. దాదాపు 400 మైళ్ళు ప్రయాణముచేసి విశాఖలో తెలుగు నూతన నిబంధనను సంపాదించి పఠించగా, అతనిలోని ఆత్మతృష్ణ తీరెను.

1833 సం॥ జూన్ 10వ తేది యజ్ఞోపవీతము (జంధ్యము) ను స్వచ్ఛందముగా త్యజించి భక్తుడైన మేజర్ బ్రెట్ గారికి సమర్పించి బహిరంగముగా తన జాతిని , ఆస్తిని పరిత్యజించెను. రెవ. చార్లెస్ లేసీగారి వలన 1833 సం॥ అక్టోబర్ 6వ తేది ఆదివారము సర్వాంగ జ్ఞానోదయ దీక్షాస్నానము పొందుటకు 300 మైళ్ల ప్రయాణము చేసి కటక్‌లోని గంగా మందిరము అను కోనేటిలో బాప్తిస్మమను ప్రవేశాచారము వలన బహిరంగముగా క్రైస్తవ ధర్మమును స్వీకరించెను. ఆ సాయంకాలముననే ప్రభు కృపావరప్రసాదమును సమీపించి పరిశుద్ధ సమభాక్ష్యము (Eucharist)లో పాల్గొనెను. క్రైస్తవుడైనందున కుటుంబీకులు ఆయనను హీనపరచిరి, ఇతరులు బహుగా హింసించినను కటకపురిలో నవ సత్‌క్రైస్తవ గోష్ఠి (The Church) లో స్థిరముగా నిలచి 'మా యేసుక్రీస్తుని మఱుగు గల్గెనురా' అను కీర్తన వ్రాసెను. అంతట పురుషోత్తముడు కేటకీస్టు హోదాలో సువార్త ముసాఫురి (Gospel Campaign) నీటను, మెట్టను ప్రయాణముచేసి అనేక ప్రాంతములు తిరిగిరి. ప్రస్తుతానికి లభ్యమయిన పేర్లు దిగువన ఉదహరించుచున్నాను. ఐదు సార్లు సువార్త ప్రచారయాత్రలో సుమారు 4 వేల మైళ్ళు నిరాడంబరముగా పాదయాత్ర చేసిరి. ఈ సుదీర్ఘయాత్రలో నిరుపేదల ఈతిబాధలు చూసి, పాలకులను అర్థించి ప్రజలను ఆదుకొనేవారు, పాఠశాలలను స్థాపించి అజ్ఞానాంధకారమును పారద్రోలుడని దొరలను ప్రోత్సహించిరి. ప్రఖ్యాత సాంఘిక సంస్కర్తలు శ్రీ వీరేశలింగం పంతులు గారు. శ్రీ రాజారాం మోహనరాయ్ గారు వీరికి సమకాలికులగుట విశేషం !

1. అగనంపూడి
2. అనంతపురము
3. అనకాపల్లి
4. అన్నవరం
5. ఆకుల తంపర (పర్ణసాగరపురం)
6. ఆముదాలవలస
7. ఆర్కోణము
8. ఇచ్ఛాపురము
9. ఉపమాక
10. ఉయ్యూరు
11. ఎలమంచిలి
12. ఏలూరు
13. ఒంగోలు
14. ఒంటి మామిడి
15. కటక్
16. కలకత్తా
17. కాకినాడ
18. కావలి
19. కొత్తకోట
20. కొత్తవలస
21. కొత్తపల్లి
22. కొత్తూరు
23. కొమ్మనాపల్లి
24. కోటపాడు
25. కోరంగి
26. కేంద్రపాడ
27. గంజాం
28. గుంటూరు
29. గంద్రేడు
30. గుంతకల్లు
31. గజపతినగరం
32. గుత్తి
33. గుల్షనాబాద్
34. గూడూరు
35. గోపాలపట్నం (విశాఖ)
36. చిట్టివలస
37. చిత్రపురము
38. చోడవరం (విశాఖ)
39. జగన్నాథపురము
40. జగన్నాయకపురము
41. జగ్గమ్మపేట (విశాఖ)
42. జార్జిటౌను (చెన్నై)
43. టెక్కలి
44. తాళ్ళూరు
45. తుని
46. తిలారు
47. తొండంగి
48. తెంబూరు
49. తేలూరు
50. దిబ్బలపాలెం
51. ధర్మవరం
52. ధూమగూడెం
53. నక్కపల్లి
54. నర్సాపురం
55. నర్సీపట్నం
56. నరేంద్రపురము
57. నల్లజర్ల
58. నవాబుపేట
59. నెల్లూరు
60. పరుషవాక్కం (చెన్నై)
61. పర్లాకిమిడి
62. పాయకరావుపేట
63. పార్వతిపురం
64. పాలకొండ
65. పాలకొల్లు
66. పిఠాపురం
67. పెదకాడిలోడు
68. పెద్దాపురం (విశాఖ)
69. పోలిపల్లి
70. పూరిజగన్నాథం
71. మచిలీపట్నం
72. బరంపురము
73. బళ్ళారి
74. బలగ
75. భద్రాచలం
76. భద్రకోట (భద్రక్)
77. భామిని
78. బాపట్ల
79. భీమవరం
80. భీమునిపట్నం
81. బెంగుళూరు ?
82. బెజవాడ
83. బొబ్బిలి
84. బోల్పూర్
85. మంగళగిరి
86. మదనపల్లి
87. మద్రాసు
88. మదనాపురం
89. మధురమాలపేట (రాజమండ్రి)
90. మునిబాలునిపాలెము
91. మాడుగుల (అనకాపల్లి)
92. మాదిగపల్లి (రాజమండ్రీ)
93. మిధునపురము
94. మొగ్గలపాలెం
95. రంగంపేట
96. రవణక్కపేట
97. రాఘుమ్మపేట
98. రాజాపులోవ
99. రాజమహేంద్రవరము
100. రాజాం
101. రాజానగరము
102. రోలుగుంట
103. రామచంద్రపురము
104. రామయ్యపేట
105. రామాయపట్టణం ?
106. రాయపురము
107. రాయవరం (చెన్నై)
108. రాయుడుతోట
109. రేణిగుంట
110. లక్ష్మిదేవిపేట
111. లబ్బా
112. వడ్డాది
113. వల్లాడ
114. విజయనగరం
115. విజయరామపురము
116. విశాఖపట్నం
117. వీరాపురము
118. వెంకటాపురము
119. శ్రీకాకుళము
120. శ్యామలాపల్లి
121. సంద్రేడు
122. సబ్బవరము
123. సామర్లకోట
124. సాలూరు
125. సావరకోట
126. సిరంపూర్
127. సింగవలస
128. సొతువాడ
129. హైదరాబాద్

తదితర చోట్ల

రెవ. బి.డి.పి. రావు, అల్‌కట్ గార్డెన్స్, రాజమండ్రి - 1 E-mail : rao_bdp@yahoo.com - Cell : 9848568139, Ph : 0883 - 2436111

1835 డిశెంబర్ 22వ తేదీన భక్తవరుని సతీమణి ప్రభువు భక్తురాలై జీవింప సాహసించి తన భర్తను వెంబడించెను. 1836 సం॥ ఏప్రిల్ 3వ తేదీన రెవ. ఎ.సట్టన్ గారి వలన కటక్ వద్ద మహానదిలో ఆమె పరిశుద్ధ బాప్తిస్మమును పొందెను. ఆమె నమ్మికను నిబ్బరపరచడానికి 'లోకము వారెల్ల లోకువ చూసిన యను కీర్తనను, క్రైస్తవాది జీవితములోని ఒడుదుకులను తట్టుకొనవలెనని 'మన సానందము / సున నెమ్మది పొందుటకన్నను' యను కీర్తనను వ్రాసెను. ఈ భక్తవర్యుని గుణశీలములను మతాశక్తిని పరీక్షించి ప్రేషితుడిగ నుండయోగ్యులని నిశ్చయించిన మీదట 1836 ఏప్రిల్ 24 తేది కటక్‌పురిలో ఆదివారమున ముగ్గురు మిషనరీలు ఆయన తలపై హస్త నిక్షేపణమును చేసి పరిశుద్ధ పరిచర్య ధర్మము నెరపుటకు (Reverend) అభిషేకించిరి. పదేండ్లు ఘనమైన నిర్విరామ సువార్త సేవ చేసి బరంపురము వచ్చు ~~సరికి~~ సాతాను గర్జించు కొదమ సింహము వలె ఈ భక్తుని చీల్చి తినివేయుటకు కాచుకొనియుండెను. తానుచేసిన తప్పిదము గూర్చి దివారాత్రములు తన మన సాక్షి చేయు నేరారోపణకు తట్టుకొన జాలక పశ్చాత్తాపముతో కృంగి కృశించి కటకపురి పోయి సేనానివేశన స్థలమున(Contonment) పల్లపు ప్రాంత నదీ తీరమున ఏకాంతముగ దినములు గడుపు చుండెను. ఒకానొక దినమున ఉత్తమ మనస్తాపనతో మహానది తీరమున నున్నయొక సారంగమున దినమెల్ల దుఃఖాక్రాంతుడై 'త్రాహిమాం క్రీస్తు నాథ' యను పాప విలాప గీతమును గొప్ప ఆర్తితో వ్రాసుకొనెను. బరంపురము తిరిగి వచ్చి ఎవ్వరిని చూడక ఒంటరిగ దినదినము కుమిలి పోవుచుండగ ఆయనకు భాప్తిస్మము స్నానదీక్ష నిచ్చిన రెవ.చార్లెస్ లేసీ దొరవారు అనుదినము పరామర్శించుచుండ, తన పాపము క్షమింప బడనేరదను నిరాశను వ్యక్తపరచిరి. 'జేసువు పాప క్షమార్పణ దాతకాడేమో' అను అవిశ్వాసమే మహాపాపమని దొరవారు చెప్పినంతనే కవి తన విశ్వాసమును కూడగట్టుకొని 1845 సం॥ 'ఎందుకే చింతిచెదవు' (హెబ్రి 13:5) యను ఓదార్పు కీర్తన వ్రాసుకొనెను. వారే మరియొకసారి 'పురుషోత్తమ సోదరా మీ పాపములు ఎక్కువైనవా? క్రీస్తుని స్లీవ రక్తపు చుక్క విలువ యెక్కువైనదియా ?' యని ప్రశ్నించగా చౌధరి గారి సందేహమంతయూ పటాపంచలై శుభప్రద నిరీక్షణతో 'దాసుల ప్రార్థన తప్పక వాసగెడు' యను కీర్తన వ్రాసుకొనెను. శరీరేచ్ఛ, నేత్రాశ, జీవపుడంబమను శోధనల పరంపరలచే ఐహిక విషయముల వైపు ఈడ్వబడు తరుణములో ఆత్మ సంబోధనముగ 'వద్దు మనసా - బుద్ధికురచ' యను హెచ్చరిక గీతమును వ్రాసెను. ఆ వెనుక పరితాపము, పాపపు టొప్పుకోలు, పశ్చాత్తాపము నొంది క్షమానుభవము గలవాడై 'యెహోవ నా మొఱలాలించెను' యను ప్రార్థనా ప్రతిఫలానంద గీతమును వ్రాసెను. పిమ్మట కటక్ మిషనరీ మహాసభలో విల్యం డాసన్ దొరవారితో విశాఖలో పని చేయునట్టి ఉద్యోగ ఏర్పాటే విశాలాంధ్రకు వారి సేవా ఫలములు ఆశీర్వాదకరమైనవి. ఏలననగా వారిరువురు చేసిన కీర్తన ప్రచురణ సేవ ఆంధ్ర క్రైస్తవ లోకానికి చిరకాల కానుకలుగ మిగిలినవి. 1866 సం॥ మూడవ ప్రచురణలో చౌధరి గారికీర్తనలే 80 కలవు ~~గాని~~ పురుషోత్తముని విరచితములైన కీర్తనలు, భజనలు, పాటలు, దరువులు, ద్విపదలుగా వింగడింపబడినవి. వెరసి 180 పైగానే పట్టిక చేసితిని. కటక్‌లోని దేవాలయ ప్రతిష్ఠ దినమున 'యెహోవా నీ మహిమా స్తవమును' రచించి పాడుచుండగ, డాసన్ దొరవారు భారతీయ సాంప్రదాయ దుస్తులలో సితార చేబూని, గజ్జెలు కట్టుకుని నాట్యం చేయుచూ ఆలయ ప్రదక్షిణ చేసెరట. వీటిలో అధిక శాతము భక్తి ప్రబోధకములు. వీరు పలువురు మిషనరీలకు మున్షిగాను, ద్విభాషి గాను పనిచేసిరి. శ్రీకాకుళం, చిట్టివలస, విశాఖ, భీమిలి, బరంపురం, కటక్ మొ॥గు చోట్ల కనీస వేతనముతో సంఘ కాపరిగను, ప్రథమ దేశీయ మిషనరీగను సేవలొనర్చిరి.

చౌధరి గారికి రహస్య (ఏకాంత) ప్రార్థన చేసుకొను వాడుక కలదు. నాగావాళి నది ఇసుక తెన్నెల మీద అర్ధరాత్రి వరకు ధ్యానించి, ప్రార్థించి కీర్తించెడివారు. వారి సతీమణి బిడ్డలను దైవభక్తితో పెంచెను. ధన్య జీవులకు ఇద్దరు కుమారులు, నలుగురు కుమార్తెలు కలరు. 1851 సం॥ సెప్టెంబర్ మాసమున రాధామణిదేవి ప్రభువునందు నిద్రించెను. అప్పటికి ఆయన వయస్సు నలుబది రెండేళ్ళు. అయినను ద్వితీయ కళత్రమును గూర్చి ఆయన ఎన్నడు తలంచలేదు. ఆయన సోదరి కుటుంబ సంరక్షణకు సహకరించెను. భక్తవర్యుని సాక్ష్య జీవితమే తుదకు వారి అన్నగారి యిరువురు కొడుకులు స్నానదీక్షను స్వీకరించిరి. ఇప్పటికిని చౌధరి గారి వంశములో ఆరవ తరము వారు స్వదేశ విదేశములలో క్రైస్తవులుగ నున్నారు. మన భక్తవర్యుడు అడుగిడిన ప్రదేశములు ఆ వెనుక ప్రేషితోద్యమ కార్యసీమా కేంద్రములు (Mission Stations) గ వర్ధిల్లినవి. మరియు వీరి స్నేహశీలమే వివిధ శాఖలలో సంఘైక్యతకు (Ecumanism) నాందియై వారి తదనంతరం బాప్టిస్ట్, లూథరన్, బ్రదరన్ (G.D.M) వారు కలిసి రూపొందించిన 1893 - 'తెలుగు క్రైస్తవ కీర్తన పుస్తకమే కాలక్రమమున విస్తృతమై (APCC-CLS) అధికారిక 'ఆంధ్ర క్రైస్తవ కీర్తన' పుస్తకముగా (1966 - కూర్పు) నానాటికి భాసిల్లుచున్నది. దేవునికి స్తోత్రము !

పదవీ విరమణ అనంతరము భక్తుడు చౌధరి గారు పాస్టర్ దాస్ అంతర్వేది గారును కలిసి కడు వృద్ధాప్యము వరకు నమ్మకమైన సేవ ఒరిస్సా ప్రాంతంలో చేసిరి. కవిగారు బ్రతికియుండగానే వారి పెద్ద అల్లుడు, ఇద్దరు కొడుకులు, రెండవ కుమార్తె, ఆమె కుమారుడు (మనుమడు) మరణించిరి. 1882 సం॥ తాను బహుగా ఎదురుచూచిన మోక్ష ప్రవేశ మాసన్నమైన దనుకొని 'సకలేంద్రియము లారా', ఆ వెనుక 'పైనమయ్యెన్నానయా' యను కీర్తన వ్రాసిరి గాని 1890 సం॥ ఆగస్టు 23 తేదీన కటక్‌లో పరమపదించిరి. ఈ రెండు కీర్తనలకు ఉపసంహరింపబడిన చరణములలో ప్రసిద్ధుల సాంప్రదాయము ననుసరించి కృతికర్త ముద్రలు(Author's Attestation) '... దాసుడు పురుషోత్తమ కవి ...' యని వ్రాసి యున్నట్లు ఋజువులు కలవు. కడవరి దినములలో తనకు ప్రియమైన కీర్తన 'ఒక్కసారె జూపవో యేసునాథా' మిక్కిలి మక్కువతో చేతులు జోడించి తల ఊపుచూ పలుమారులు పాడెడి వారట! పురుషోత్తమ చౌధరి గారు మత స్వీకారానంతరము వ్రాసిన పద్య గద్య రచనలు : 1833-కులాచార పరీక్ష; ముక్తిమార్గ ప్రదర్శనము*; జగన్నాథపరీక్ష*; 1845-యేసు నాయక శతకము; యేసు క్రీస్తు ప్రభు శతకము; 1846- రక్షణ చరిత్ర; నిస్తార రత్నాకరము; 1847-విగ్రహ నిర్మాణము*; పంచచామర పద్యములు; పంచరత్నములు; 1851-క్రైస్తవ నీతి ప్రకాశము; 1853-బ్రహ్మ జ్ఞానము*; 1863-మశూచి విశూచి సంకట భ్రాంతి నివృత్తి*; మనసే మూలము*; 1871-సత్యవేద సార సంగ్రహము; 1874-సత్యభజన; 1884-దేవుని విరాడ్రూప వర్ణనము*; బైబిల్ సంబంధాశ సూచిక (concordance)*; దైవిక శాంతి మార్గము*; ఆంధ్ర ప్రసంగములు - 1877*; తీర్పు దినముపై ప్రసంగము*; 1877. (రెవ. జాన్ హేదొర వారి బైబిల్ అనువాదంలో సహకరించిరి) 'నగర సంకీర్తనములను' ప్రవేశపెట్టిన శ్రీ త్యాగరాజ స్వామికి వీరు సమకాలీకులు అగుట వలన తనదైన శైలిలో వీధులలో చక్కటి 'మంగళ వార్త గీతికలను' (Evangelistic Songs) రచించి ఆహ్లాదకరముగా పురవీధులలో ఆలపించిరి. కవిగారి జీవిత కాలములోనే తెలుగు నేర్చిన మిషనరీలు వ్యాపించియున్న ఆఫ్రికా, ఇంగ్లాండ్, కెనడా, అమెరికా, బర్మా, మోల్మెన్, రంగూన్, తెలంగాణా, ఖరగ్‌పూర్, తాతానగర్, మున్నగు ప్రాంతములకు వీరి కీర్తనలను ప్రపంచకము చేసిరి.

కీర్తనలను అనువదించుటలో వీరొక వింత పోకడను ప్రవేశపెట్టినారు. ఉదా: ఆంగ్లంలో షార్లెట్ ఇలియట్ అనునామె రచించిన "Just as I am without" అను కీర్తనకు హెచ్. హార్న్ మిషనరీ " ఉన్నట్టు నేను వచ్చెదన్" (334) *Quebec / Wood North* యను పాశ్చాత్య రాగముననే అనువదించగా, వీరు ముఖారి రాగములో 'ఉన్నపాటున వచ్చుచున్నాను' (315) అను కర్ణాటక బాణీలో తన విద్వత్తును ప్రదర్శించిరి. ఆ వెనుక పలువురు క్రైస్తవ కవి పుంగవులు యీ వింతపోకడను వెంబడించి ఫలాని ఆంగ్ల కీర్తనలకు మూలములు తెలుగుననే యుండెనేమోనని భ్రమించునంతగ దేశీయతను నిభిడీకరించిరి. చౌధరి గారి సాహసము, త్యాగము, విశ్వాస పోరాటమును చూచిన సమకాలికులలో సవర్ణులనేకులు క్రీస్తు ప్రభుని తమ రక్షకునిగా అంగీకరించిరి. వారి భక్తి రస కీర్తనలు ప్రజలలో ఆసక్తి కలిగించగా దళితులు కూడా సంగీతము, సంస్కృతమును అభ్యసించి సమోన్నత కీర్తనలను రచించి తరించిరి!

రాగములను నేర్చినంత మాత్రమున అందరు అన్ని కీర్తనలు (ఏకాంత ధ్యానమునకు మినహాయించి) పాడకూడదు. అవి ఏక కంఠ గానమా (Solo), యుగళ గీతమా (Duet), బృందగానమా(Choir) సామూహిక భజనలా (Corporal Singing) లేక గాన ప్రతిగానమా (Antiphony) యని వివేచించి పాడుటకు పూనుకోవాలి.

**ద్విశత వార్షికోత్సవమును పురస్కరించుకొని, మనకవివర్యుని రచనలన్నింటిని శ్రీ జె.జె. చౌధరి గారు రెండు సంపుటాలుగా పునర్ముద్రించుచున్నారు. * అలభ్య రచనలను వారి కందించుటలో సంప్రదించి, తోడ్పడండి.**

జేమ్స్ జె. చౌధరి, 86/87, న్యూ వేంకటేశ్వర కాలనీ, నల్గొండ - 508 001. ఫోన్ : 08682-248153

| | | |
|---|---|---|
| 1. | 151 | అందమైన క్రీస్తు కథ |
| 2. | 185 | అపుడర్చకాదు లుప్పొంగిరి |
| 3. | * | అదిగో క్రీస్తుడు మేఘూ |
| 4. | - | అదిగో నాడు ధరకు వచ్చిన యతడే |
| 5. | * | అయ్యో నరులారా |
| 6. | * | అయ్యో మానవులారా |
| 7. | 230 | అయ్యో యిది యెంత దు ఖము |
| 8. | **274** | ఆచరించుచున్నాము (విల్యం డాసన్ ?) |
| 9. | 347 | ఆనందమగు ముక్తి |
| 10. | 178 | ఆ యంధకారంపు జేయిలో |
| 11. | - | ఆహో యీ చెడ్డ హృదయము |
| 12. | 289 | ఇకనేమి గతియున్నది |
| 13. | 163 | ఇదిగో గొఱ్ఱెల కాపరి |
| 14. | - | ఇతరుల దప్పించ నెరిగి |
| 15. | 357 | ఇతరుల సాక్ష్యము |
| 16. | 224 | ఇదిగో నా శిష్యులారా |
| 17. | 160 | ఇదిగో శుభద రక్షణము |
| 18. | 58 | ఇది యెహోవా కలిగించిన |
| 19. | - | ఇదెగదా జనులార ఇల పథము |
| 20. | * | ఇదేమి వెఱ్ఱి ; యేమి వెఱ్ఱి |
| 21. | * | ఇప్పటి నరులార |
| 22. | 107 | ఉదయించినాడు |
| 23. | 315 | ఉన్నపాటున వచ్చుచున్నాను |
| 24. | - | ఎంతో వేగము చెల్లి పోవును |
| 25. | 502 | ఎంతో శృంగారమైనది |
| 26. | 394 | ఎందుకే చింతించెదవు |
| 27. | 319 | ఎఱిగి యెఱిగి చెడిపోతివి |
| 28. | 154 | ఎవరు భాగ్యవంతులౌదు |
| 29. | 477 | ఏది నా విశ్రాంతి |
| 30. | 184 | ఏమాశ్చర్యము ప్రియులారా |
| 31. | - | ఒక్కసారి జూపవో యేసునాధ |
| 32. | 231 | ఓహోహో మా యన్నలారా |
| 33. | * | కన్నతండ్రి వనుకొంటి |
| 34. | - | కల్వరిగిరి దరి కలిగి |
| 35. | - | కలుగుగాక దేవా |
| 36. | - | కృపమాలినట్టి పాపపు |
| 37. | 188 | చూడరే క్రీస్తుని జూడరే |
| 38. | * | చూడురా ! యివి చుడురా ! |
| 39. | * | చెప్పినట్లు చేయలేవు |
| 40. | **200** | చేడియలు గుంపులు కూడిరి (అనామకము ? ) |
| 41. | x | జగతిలోపల మెండుగ |
| 42. | - | తనువు మీ కొఱకిచ్చు క్రీస్తుని |
| 43. | 313 | త్రాహిమాం క్రీస్తునాధ |
| 44. | x | తుది దివసము రానున్నది |
| 45. | 42 | తెల్లవారిన వేళ |
| 46. | 373 | దాసుల ప్రార్థన |
| 47. | 4 | దేవా దివ్యానంత ప్రభావా |
| 48. | x | దేవా నీ స్వరూపు దాల్చు |
| 49. | 523 | దేవాది దేవాత్మజా |
| 50. | 252 | దేవుడిచ్చిన దివ్య (వాక్య / శాస్త్ర) |
| 51. | - | దేహమనెడిన ఆవరణములో |
| 52. | 377 | నన్ను గన్నయ్య రావే |
| 53. | - | నమ్మితినయ్యా నీ పాదములే |
| 54. | 228 | నాడు వచ్చినట్లు గాదు |
| 55. | 179 | నా యన్న రాగదే |
| 56. | 292 | నిజముగ పరిశుద్ధుడొకడే |
| 57. | - | నిలబడి భూవి యందే |
| 58. | 393 | నీ చరణములే నమ్మితి |
| 59. | - | పరమ రక్షక యేసు |
| 60. | - | పరమాత్ముడితడే |
| 61. | 25 | పరలోకమునునుండు దేవ |
| 62. | 504 | పరిశుద్ధి, పరిశుద్ధి, పరిశుద్ధి |
| 63. | * | పాప వినాశీ సద్రక్ష |
| 64. | * | పాపిరా రమ్ములెమ్ము |
| 65. | 187 | పాపుల యెడ క్రీస్తుని |
| 66. | * | పాపులార మీ పని |
| 67. | - | ప్రేమ పూరిత్ సత్య దేవుని |
| 68. | - | ప్రేమ స్వరూపుని |
| 69. | 486 | పైనమై యున్నానయ్యా |
| 70. | 484 | పోపోవే యో లోకమా |
| 71. | 303 | పోయెగ పోయెగ కాలము |
| 72. | **399** | భయమునొందకుము (విల్యం డాసన్ ?) |
| 73. | 75 | మంగళంబని పాడరే |
| 74. | 72 | మంగళము బాడరే |
| 75. | 73 | మంగళమే యేసునకు |
| 76. | 295 | మన మొదటి తలిదండ్రుల్ |
| 77. | 489 | మనసానందము బొందుటకన్న |
| 78. | - | మనసు కలిగిన వేళ మహిత్ |
| 79. | x | మనస్సున నెమ్మది |
| 80. | **229** | మహిమతో మన యేసు (గొల్లపల్లి నథానీయేలు ? ) |
| 81. | 490 | మా యేసు క్రీస్తుని మఱుగు |
| 82. | * | మాయలోక మాయలో |
| 83. | * | మాయలోక మాయసర్వము |
| 84. | - | ముక్తిని బొందగోరు |
| 85. | 16 | యెహోవ నా మొఱలాలించెను. |
| 86. | 586 | యెహోవా నీ మహిమస్తవము |
| 87. | 435 | యెహోవా మా తండ్రిగాడ |
| 88. | 299 | యేసునాధ కథా సుధా |
| 89. | 433 | యేసు నామంబెత్తి |
| 90. | - | యేసు నామ సుధామధుర |
| 91. | - | యెహోవా నందనా పాపేందనాగ్ని |
| 92. | 137 | యేసు నామమెంతో మధురం |
| 93. | * | యేసు నామమెంతో మధురమని |
| 94. | 138 | యేసు నామమే పావనము |
| 95. | - | యేసు నామామృతము |
| 96. | 174 | యేసు వంటి ప్రియబంధుడు |
| 97. | 177 | యేసు శిష్యులకు నెరుక |
| 98. | * | యేసు సిలువలో వెలసిన |
| 99. | **105** | రారె గొల్లవారలారా నేటి రాత్రి ? |
| 100. | 83 | రారె మన యేసు స్వామిని |
| 101. | 301 | రారో జనులారా వేగము |
| 102. | **323** | రావయ్యా యేసునాథా (అనామకము ? ) |
| 103. | 365 | లేలెమ్ము క్రైస్తవుడా |
| 104. | 480 | లోకము వారెల్ల లోకువ |
| 105. | 89 | వందనమయ్యా యేసు నీకు |
| 106. | 74 | వందనమే యేసునకు |
| 107. | 106 | వచ్చి గాబ్రియేలు పల్కెను |
| 108. | 473 | వద్దు మనస బుద్ధి కురుచ |
| 109. | x | వారె మంచి క్రైస్తవులు గద |
| 110. | 155 | వినరయ్య నరులారా |
| 111. | 150 | వినరె మనుజులారా |
| 112. | - | వినరే క్రీస్తుని బాధా విధము |
| 113. | 251 | వినరే యపొస్తలుల కార్యముల్ |
| 114. | 104 | వినరే యో నరులారా |
| 115. | - | విశ్వాధిపతి యేసు |
| 116. | 478 | విసుకదే ప్రాణంబు |
| 117. | x | శాంతి యెనర్చున్ |
| 118. | 390 | సందియము వీడవె |
| 119. | 485 | సకలేంద్రియములారా |
| 120. | - | సర్వపాప విముక్తి |
| 121. | x | సర్వములో సర్వమునై |
| 122. | 255 | సుఖమిచ్చె గదా మాకు |
| 123. | 215 | సుదతులారా మీరిచ్చోట |

## కవి సామ్రాట్ శ్రీ శ్రీ శ్రీ పురుషోత్తమ చౌధరి గారి కీర్తనలు (5-9-1803 = 23-8-1890)

x  గుర్తు గల కీర్తనలు అసంపూర్తిగా యున్నవని తోచుచున్నవి.

-  గుర్తు గల కీర్తనలు కేవలము పల్లవి, పల్లవి ప్రారంభాలుగా పరిశోధన వ్యాసాలలో ప్రస్తావించబడినవి. (అలభ్యములు)

*  గుర్తు గల కీర్తనలు (1893 - 1965 సం॥ వరకు) ప్రచురితమైన బాపిస్ట్, జి.డి.ఎం., లూథరన్, సి.ఎల్.ఎస్., మెథోడిస్ట్ అంగ్లీకన్ కీర్తన పుస్తకాలలో లభ్యమైనవి.



సేవా ప్రారంభంలో



నిండు వృద్ధాప్యంలో

పురుషోత్తమచౌధరి గారి కీర్తనలు 130 అని పరిశోధకులు, చరిత్రకారులు నొక్కివక్కాణించుచున్నారు గాని, నేటి వరకు అట్టి కీర్తన సంపూర్ణ ప్రతి గాని, పట్టిక గాని కనిపించుట లేదు. బాపిస్ట్ మిషనరీ విల్యం డాసన్ దొరవారును మన కవి గారును కలసి చివరిగ (1866) ప్రచురించిన 3వ ప్రతిలో 78 కీర్తనలు చౌదరి గారివే. అదియు, నాకు లభ్యం కాలేదు. అ వెనుక చౌధరి గారు అప్పడప్పడు వ్రాసిన కీర్తనలను విడివిడిగ పత్రికలకు, మిషనరీలకు, రాజస్థానములకు మిత్రులైన బ్రిటిష్ ఉద్యోగులకు పంపెడివారు. మరియొక కారణము వృద్ధాప్యము వలనను తెలుగు ప్రాంతమునకు దూరముగా యుండుట వలనను వారు ప్రచురణ పనికి అంతగ పూనుకొనలేదు.

కవి సామ్రాట్, చౌధరి గారి కీర్తనలను పండితులు క్రింది విధముగా వర్గీకరించిరి.

| | | | |
|---|---|---|---|
| 1. | ఆత్మానందము | 11 | వర్ణన |
| 2. | ఆదరణ | 12 | వాచక |
| 3. | ఆర్తి | 13 | విజ్ఞాపన |
| 4. | చారిత్రక | 14 | సందర్భ సహిత |
| 5. | జపక్రముము | 15 | స్వానుభవ |
| 6. | తిథి | 16 | సిద్ధపాటు |
| 7. | ధ్యాన | 17 | సిద్ధాంత |
| 8. | పశ్చత్తాప | 18 | సిలువ (పరార్థశ్రమానుభవము) |
| 9. | ప్రభోదాత్మక | 19 | సువార్త ప్రచార |
| 10. | వందన | 20 | హెచ్చరిక |

నాకు గల పరిమితి వ్యవధిలోను, సమాచారము తోను వారి 130 కీర్తనల పట్టికను చూపితిని. ప్రస్తుతము వాడుకలో యున్న ఆంధ్ర క్రైస్తవ కీర్తనలు (1966 సం॥) కూర్పులో 70 + (6 ? ), బాప్టిస్ట్, జి.డి.ఎం., లూథరన్, ఆంగ్లికన్, మెథోడిస్ట్, సి.ఎల్.ఎస్., కీర్తన పుస్తకము (1893 - 1965 వరకు) లలో చెదురుమదురుగా అగుపడు కీర్తనలు 22, చరిత్ర కారులను, పరిశోధన వ్యాసాలలో ప్రస్తావించిన అసంపూర్తి (లేక) కేవలము పల్లపుల ప్రారంబాలను, హితవాది, రవి, సత్యదూత యనెడి పత్రికలలో లభ్యమైనవియు 25, వెరసి 123 కీర్తనల వరకు లభించుచున్నవి. శాస్త్రీయ సంగీతములతో విద్వత్తును ప్రదర్శించిన చౌధరి గారి కృషి దళిత క్రైస్తవులలో ప్రోత్సాహము కలిగించి క్రైస్తవులు సంస్కృతము సంగీతము నేర్చి సమోన్నత కీర్తనలు వ్రాయగల్గిరి.

### విజ్ఞప్తి

చదువరులు పైనుదహరించిన అసంపూర్తి / అలభ్య కీర్తనలను దయతో జిరాక్స్ ప్రతులను పోస్టులో పంపించినచో మన చౌదరి గారి కీర్తనలను సంపూర్తిగా ప్రచురించుటకు తోడ్పడగలరని ప్రార్థించుచున్నాను.

తమ సవరణలు సలహాలు తెలుపగలరు.

ఇట్లు
భవదీయుడు,
B.D.P. Rao 24.6.'03
బి.డి.పి. రావు

**రెవ. బి.డి.పి. రావు,**
ఆల్కట్ తోట, రాజమండ్రి - 1
ఫోన్ : (0883) - 2436111, 2473210
సెల్ : 98485 68139